RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను


ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 33 పేజీలు - 04 వెల - 04/- మంగళవారం 5 నవంబర్ 2024

# దేశంలోనే ఉత్తమమైన క్రీడా పాలసీ



- ఒలింపిక్స్ లో స్వర్ణం గెలిస్తే రూ.7 కోట్లు ఇస్తాం...
- దేశంలోనే నెంబర్ వన్ గా ఏపీ: సీఎం చంద్రబాబు
- ఏపీ కొత్త క్రీడా విధానంపై చంద్రబాబు సమీక్ష
- క్రీడా పోటీల్లో పతకాలు గెలిచేవారికి భారీగా ప్రోత్సాహకాలు
- ప్రోత్సాహకాలు అందించడంలో నెంబర్ వన్ కానున్న ఏపీ

అమరావతి ఆంధ్ర ప్రగతి నవంబర్ 03: క్రీడా పోటీల్లో పతకాలు సాధించే వారికి మంచి ప్రోత్సాహకాలు అందిస్తే క్రీడల పట్ల అందరికీ ఆసక్తి పెరుగుతుందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఇవాళ ఆయన రాష్ట్ర నూతన క్రీడా పాలసీపై అధికారులతో చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఒలింపిక్స్, ఏషియన్ గేమ్స్, వరల్డ్ చాంపియన్స్, నేషనల్ గేమ్స్, ఖేలో ఇండియా గేమ్స్, నేషనల్ స్కూల్ గేమ్స్ లో పతకాలు పొందిన వారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు ఈ ప్రోత్సాహకాల్లో హర్యానా రాష్ట్రం ముందుండగా..... ముఖ్యమంత్రి సూచనలతో కొత్త పాలసీలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ ప్రోత్సాహలు ఇచ్చే రాష్ట్రంగా ఏపీ అవతరించనుంది. ఒలింపిక్స్ లో బంగారు పతకం సాధించిన వారికి ఇప్పటి వరకు రూ.75 లక్షలు ఇస్తుండగా... ఇకపై రూ.7 కోట్లు ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే రజత పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు ఇస్తుండగా....

మిగతా 2లో

## ఈ నెల 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు...

- అసెంబ్లీ, మండలి సమావేశాలకు నోటిఫికేషన్ జారీ చేసిన గవర్నర్
- ఈ సమావేశాల్లోనే బడ్జెట్ ప్రవేశపెట్టనున్న కూటమి ప్రభుత్వం
- పలు చట్ట సవరణ బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం




అమరావతి ఆంధ్ర ప్రగతి నవంబర్ 03: ఏపీ అసెంబ్లీ సమావేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ నేడు ఏపీ అసెంబ్లీ, శాసనమండలి సమావేశాల నోటిఫికేషన్ జారీ చేశారు. నవంబరు 11 నుంచి అసెంబ్లీ, మండలి సమావేశాలు జరగనున్నాయి. కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. అంతేగాకుండా, పలు చట్ట సవరణ బిల్లులు కూడా ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తాత్కాలిక ప్రాతిపదికన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ బడ్జెట్ కాలపరిమితి ఈ నెలాఖరుతో ముగియనుండగా, తాజా అసెంబ్లీ సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్ తీసుకురానున్నారు

## ఎపిలో మరో ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల




అమరావతి ఆంధ్ర ప్రగతి నవంబర్ 03: తూర్పుగోదావరి-పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో ఉప ఎన్నికకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నేడు షెడ్యూల్ విడుదల చేసింది. తూర్పుగోదావరి- పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉన్న షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక కోసం ఈ నెల 11న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఈసీ తెలిపింది. నవంబర్ 18వరకు నామినేషన్లు స్వీకరించి.. 19న నామినేషన్లను పరిశీలన చేపడతారు. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు నవంబర్ 21గా పేర్కొన్నారు. డిసెంబర్ 5 (గురువారం)న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహించి.. డిసెంబర్ 9న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నట్లు ప్రకటనలో తెలిపారు.గతంలో తూర్పుగోదావరి- పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి పీడీఎఫ్ తరఫున గెలిచిన యూటీఎఫ్ నేత షేక్ సాబ్జీ గతేడాది డిసెంబర్ 15న రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయన పదవీ కాలం 2027 మార్చి 29 వరకు ఉండటంతో ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది.

# క్రిమినల్స్ తో గేమ్స్ ఏంటి ?

**పోలీసులపై నిప్పులు చెరిగిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**



- సొంత నియోజకవర్గంలో పర్యటన
- పిఠాపురం సభకు హాజరు
- పోలీసులు మీనమేషాలు లెక్కిస్తున్నారంటూ ఆగ్రహం
- బాధ్యతగా వ్యవహరించాలని హోంమంత్రి అనితకు సూచన
- పరిస్థితి చేయి దాటితే తాను హోం శాఖను తీసుకుంటానని వ్యాఖ్యలు

పిఠాపురం ఆంధ్ర ప్రగతి నవంబర్ 03: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ సొంత నియోజకవర్గం పిఠాపురంలో పర్యటించారు. పిఠాపురంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న పవన్ కల్యాణ్... రాష్ట్రంలోని పోలీసులపై నిప్పులు చెరిగారు. గత ప్రభుత్వ పాలనలో గరుడ్ అనే ఎస్పీ తనపై జులుం ప్రదర్శించాడని వెల్లడించారు. ప్రజలకు అభివాదం చేస్తుంటే, కూర్చోమంటూ తనను భయపెట్టే ప్రయత్నం చేశాడని వివరించారు.

"నన్ను కూర్చోమని భయపెడతారు సరే.. మరి ఒక రేపిస్టును మీరు ఎందుకు వదిలేస్తారు? ఒక ముఖ్యమంత్రిని చంపేస్తామని చెప్పినవాడ్ని ఎందుకు వదిలేస్తారు మీరు? మాకు ఈ అన్యాయం జరుగుతోంది అని సోషల్ మీడియాలో పెడితే, అన్యాయానికి కారకులైన వారిని మీరు వదిలేస్తారు! గత ప్రభుత్వ పాలన తాలూకు ఫలితాలు ఇవన్నీ. అప్పులు ఎలా వారసత్వంగా వస్తాయో, వీరు చేసిన నేరాలు కూడా అలాగే వారసత్వంగా వచ్చాయి. వీళ్ల చేసిన అలసత్వం కూడా వారసత్వంగా వచ్చింది.

మిగతా 2లో



## విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

- అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్ష
- విద్య, క్రీడలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో
- ప్రగతి సాధన దిశగా అడుగులు
- గొల్లప్రోలు బాలుర జెడ్పీ పాఠశాల
- విద్యార్థులతో పవన్ ముఖాముఖి

2లో

# డిసెంబరు చివరినాటికి అమరావతి పనులకు టెండర్లు

- : మంత్రి నారాయణ
- రూ.38 వేల కోట్లతో అమరావతి పనులకు టెండర్లు
- చీఫ్ ఇంజినీర్ల కమిటీ నివేదిక ఆధారంగా కార్యాచరణ
- ఐదు బెస్ట్ సిటీల్లో ఒకటిగా అమరావతిని నిర్మిస్తామన్న నారాయణ



అమరావతి ఆంధ్ర ప్రగతి నవంబర్ 03: రాష్ట్ర రాజధాని అమరావతి నగరంలో వివిధ అభివృద్ధి పనుల కోసం టెండర్లు పిలుస్తున్నామని ఏపీ పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ వెల్లడించారు. అసెంబ్లీ భవనాలు, రోడ్లు, అధికారుల భవనాలు, హైకోర్టు భవనాలు, జడ్జిలు, మంత్రుల బంగ్లాలకు సంబంధించి రూ.38 వేల కోట్లతో టెండర్లకు సంబంధించిన కార్యాచరణ మొదలైందని తెలిపారు. జులై 24న చీఫ్ ఇంజినీర్లతో టెక్నికల్ కమిటీ ఏర్పాటు చేశామని, రాజధాని పనులకు సంబంధించి చీఫ్ ఇంజినీర్ల కమిటీ అక్టోబరు 29న నివేదిక సమర్పించిందని చెప్పారు. ఇంజినీర్ల కమిటీ నివేదిక ప్రకారం సీఆర్డీఏ ముందుకు వెళుతుందని అన్నారు. ఈ క్రమంలో, డిసెంబరు చివరి నాటికి అమరావతికి సంబంధించి అన్ని టెండర్లు పిలవాలని ఆదేశించామని మంత్రి నారాయణ తెలిపారు. మూడేళ్లలో రాజధాని పనులు పూర్తి కావాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని వెల్లడించారు. **మిగతాది 2లో...**



2లో

## ఏపీ టెట్ ఫలితాల విడుదల..

- అర్హత సాధించిన అభ్యర్థులకు లోకేశ్ శుభాకాంక్షలు
- ఫలితాలను విడుదల చేసిన మంత్రి లోకేశ్
- అక్టోబర్ 3 నుంచి 21 వరకు టెట్
- 1,87,256 మంది అభ్యర్థుల ఉత్తీర్ణత
- త్వరలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్

# దేశంలోనే ఉత్తమమైన క్రీడా పాలసీ

**(మొదటి పేజీ తరువాయి).** ఇకపై రూ.5 కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి ఇప్పటి వరకు రూ. 30 లక్షలు ఇస్తుండగా ఇకపై రూ.3 కోట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. అంతేకాదు, ఒలింపిక్స్ లో పాల్గొన్న వారికి రూ.50 లక్షల చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని సీఎం సూచించారు. అదే విధంగా ఏషియన్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి రూ.4 కోట్లు, రజత పతకం సాధించిన వారికి రూ.2 కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి రూ.1 కోటి చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని సూచించారు. ఏషియన్స్ గేమ్స్ లో పాల్గొన్న వారికి రూ.10 లక్షలు ఇవ్వాలని పేర్కొన్నారు.వరల్డ్ ఛాంపియన్ షిప్, వరల్డ్ కప్ పోటీల్లో బంగారు పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు, రజతం సాధించిన వారికి రూ.35 లక్షలు, కాంస్యం సాధించిన వారికి రూ.25 లక్షలు ఇవ్వనున్నారు. నేషనల్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి రూ.10 లక్షలు, రజతం సాధించిన వారికి రూ.5 లక్షలు, కాంస్య పతకం సాధించిన వారికి రూ.3 లక్షల ప్రోత్సాహం ఇవ్వాలని ప్రతిపాదనలు చేశారు. ఖేలో ఇండియా గేమ్స్, నేషనల్ స్కూల్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి రూ.2.50 లక్షలు, రజత పతకం సాధించిన వారికి రూ.2 లక్షలు, కాంస్యం సాధించిన వారికి రూ.1 లక్ష చొప్పున ప్రోత్సాహం ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఒలంపిక్, ఏషియన్ గేమ్స్ లో పతకాలు సాధించిన వారికి గ్రూప్-1 ఉద్యోగులుగా నియమిస్తామని తెలిపారు. ఈ సూచనల ప్రకారం మార్పులు చేసి కేబినెట్ లో నూతన పాలసీ తీసుకురావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

# క్రిమినల్స్ తో గేమ్స్ ఏంటి ?

**(మొదటి పేజీ తరువాయి)**

అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి చెబుతున్నాను... లా అండ్ ఆర్డర్ బలంగా అమలు చేయండి అని చెబుతుంటే, పోలీసు ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదు. ఇదివరకేమో శాంతిభద్రతలు మొత్తం నియంత్రణలో లేకుండా చేసేశారు, ఇప్పుడేమో ధర్మబద్ధంగా శాంతిభద్రతలు అమలు చేయమంటుంటే ఆలోచిస్తున్నారు... ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారో అర్థం కావడంలేదు.

క్రిమినల్ కు కులం ఉండదు, క్రిమినల్ కు మతం ఉండదు... పోలీసు అధికారులకు ఎన్నిసార్లు చెప్పాలి? ఒకడ్ని అరెస్ట్ చేయాలంటే కులం సమస్య వస్తుందంటారు... కులం సమస్య ఎందుకు వస్తుంది? మూడేళ్ల ఆడబిడ్డను రేప్ చేస్తే కులాన్ని వెనుకేసుకొస్తారా మీరు? ఏం మాట్లాడుతున్నారు మీరు? మీరు ఐపీఎస్ చదివారు కదా... ఇండియన్ పీనల్ కోడ్ ఏం చెబుతోంది మీకు? క్రిమినల్స్ ను వెనకేసుకురమ్మని భారతీయ శిక్షా స్మృతి చెబుతోందా మీకు? పోలీసు అధికారులు మారాలి... ఇదే మీకు చివరి హెచ్చరిక!పోలీసు అధికారులకు చెబుతున్నాను, డీజీపీ గారికి కూడా చెబుతున్నాను... ఇంటెలిజెన్స్ అధికారులకు, జిల్లా ఎస్పీలకు చెబుతున్నాను... జిల్లా కలెక్టర్లకు చెబుతున్నాను... అభివృద్ధికి లా అండ్ ఆర్డర్ చాలా కీలకమైనది. హెూంశాఖ మంత్రి అనిత గారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. వైసీపీ వ్యక్తులు ఇష్టం వచ్చినట్టు రౌడీల్లా వ్యవహరిస్తుంటే మీరేం చేస్తున్నారు? ఆడబిడ్డలను అవమానిస్తుంటే మీరు చర్యలు తీసుకోరా? మీరు బాధ్యతగా వ్యవహరించండి...

నేను పంచాయతీరాజ్ శాఖ మంత్రిని... హెూంమంత్రిని కాను. పరిస్థితి చేయిదాటితే నేనే హెూంశాఖను తీసుకుంటాను... నేను హెూంశాఖను తీసుకుంటే యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ లా వ్యవహరిస్తాను. డిప్యూటీ సీఎం పదవి పోయినా ఫర్వాలేదు... ప్రజల కోసం పోరాటం చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాను.

ఇళ్లలోకి వచ్చి రేప్ లు చేస్తాం అని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు... అది భావప్రకటనా స్వేచ్ఛ అని వైసీపీ నేతలు అంటున్నారు. తెగేదాకా లాగకండి... ఈ ప్రభుత్వానికి సహనం ఎంతుంటుందో, ఈ ప్రభుత్వానికి తెగింపు కూడా పదింతలు ఎక్కువ ఉంటుంది. అధికారంలో ఉన్నాం కాబట్టే సంయయనం పాటిస్తున్నాం... చేతకాక కాదు" అని పవన్ స్పష్టం చేశారు.

# విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



పిఠాపురంఆంధ్ర ప్రగతి నవంబర్ 03::

పిఠాపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో నంబర్ వన్ చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్టు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. విద్య, క్రీడలు, శాస్త్ర మరియు సాంకేతిక రంగాల్లో ప్రగతి సాధన దిశగా అడుగులు వేస్తున్నట్టు తెలిపారు. సోమవారం ఉదయం పిఠాపురం నియోజకవర్గ పర్యటనలో భాగంగా గొల్లప్రోలులోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా స్కూల్లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్ ని ప్రారంభించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులతో ముఖాముఖిగా సంభాషించారు. పిఠాపురం నియోజకవర్గానికి శాసన సభ్యుడిగా కాకుండా మీలో ఒకడిగా ఒక్క నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తే చాలు అన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం.నేను చదువుకునే రోజుల్లో నాయకులు ఎలా ఉండాలి అని ఊహించుకున్నానో.. అలా నేను ఉండాలని ప్రయత్నం చేస్తున్న.విద్యార్థులు ఎంత బాగా చదువుకుంటే దేశం అంత అభివృద్ధి చెందుతుంది. పాఠశాలల్లో మరుగుదొడ్లు, తాగు నీరు, ఆట స్థలాలు బాగుంటే ఆహ్లాదకర వాతావరణంతో విద్యార్థులు బాగా చదువుకుంటారు.

విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యం.విజువల్ థింకింగ్ మీద దృష్టి సారించాలి. డ్రాయింగ్ స్కిల్స్ బాగుంటే చదివిన చదువు కూడా ఎక్కువగా గుర్తు ఉంటుంది.ఉపాధ్యాయులు మైండ్ మ్యాపింగ్ మీద దృష్టి సారించాలి. అవసరం అయితే మైండ్ మ్యాపింగ్ మీద వర్క్ షాపు నిర్వహించాలి

### కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు హామీ

విద్యార్థులతో ముఖాముఖీ సమావేశంలో భాగంగా పవన్ కళ్యాణ్ తరగతి గదిలోని ప్రతీ విద్యార్థి పేరు అడిగి తెలుసుకుని కరచాలనం చేశారు. పాఠశాలకు ఇంకా ఏమైనా సౌకర్యాలు కావాలా అని ఆయన అడిగారు. కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరారు. తక్షణం స్కూలు ప్రధాన ఉపాధ్యాయురాలిని పిలిచి కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు ఎన్ని కంప్యూటర్లు కావాలని ఆరా తీశారు. త్వరలోనే పిఠాపురం నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలి .!

## -ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు కె.నాగేంద్రప్ప




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 04:

రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతర భృతి (%×=%) 30% వెంటనే ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.నాగేంద్రప్ప జిల్లా కార్యవర్గ సమావేశం లో ముఖ్య మంత్రిని డిమాండ్ చేయడం జరిగింది. జిల్లా కార్యవర్గ సమావేశము జిల్లా కార్యలయము నందు తేది. 03.11.2024న ఉదయం 11.00 గం,,లకు జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్రప్ప అధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశములో అధ్యక్షులు మాట్లాడుతూ ఈ సమావేశం లో పలు తీర్మానాలు చేయడం జరిగిందని అదేవిధంగా వివిధ శాఖలలో పని చేస్తున్న ఉద్యోగులు లేవనెత్తిన పలు సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది అని తెలియజేశారు. తేది.25.11.1993 కు ముందు నియామకమైన యన్ యంఆర్/పార్ట్ టైం/ ఫుల్ టైం/ కంటింజెంట్ ఉద్యోగులు రిటైర్మెంట్ వయసు దగ్గరికి వచ్చినా ఇంత వరకు సర్వీస్ క్రమబద్ధీకరించని కారణంగా వారు ఎటువంటి ఆర్థిక లబ్ధి లేకుండానే రిటైర్మెంట్ కావలసిన పరిస్థితి వస్తుంది. కావున, వారి సర్వీసును వెంటనే క్రమబద్ధీకరించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బకాయిలు, సరెండర్ లీవు, ఉద్యోగులు వారి వైద్య, విద్య ఖర్చుల అవసరాల నిమిత్తం పెట్టుకొన్న ఏపీజియల్ఐ, జిపిఎఫ్ లోన్ లు తక్షణం మంజూరు చేయాలని, ఉద్యోగుల ఆరోగ్య శ్రీ పథకం పరిధి 5 లక్షలకు పెంచాలని, సీపీయస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, పిఆర్సి కాల పరిమితి ముగిసి సంవత్సర కాలం అయినందున మధ్యంతర భృతిని (%×=%) 30% వెంటనే ప్రకటించాలని, గత ప్రభుత్వం లో ఉద్యోగుల పై కుట్ర పూరిత పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని, అన్నీ శాఖల్లో పని చేస్తున్న అర్హత కలిగిన ఉద్యోగులకు నెలవారీ పదోన్నతి విధానాన్ని అమలు చేయాలని, వైద్య, ఆరోగ్య శాఖలో నేషనల్ హెల్త్ మిషన్ లో ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ తో జీతాలలో కోతలు విధించడం అన్యాయం అని ఇటువంటి చర్యలను వెంటనే విరమించాలని, వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగుల సర్దుబాటుతో పేరుతో ఇబ్బంది పడుతున్నందున గత ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు 143 మరియు 32 లను వెంటనే రద్దు చేయాలని, పెన్షనర్స్ కు అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ పాత పద్ధతిలోనే అనగా 70 సంవత్సరాలు నిండిన వారికి 10 శాతం, 75 ఏళ్లు పై బడిన వారికి 15 శాతం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి తిరుపాలయ్య, సహా అధ్యక్షులు శ్రీహరి, కోశాధికారి శ్రీనివాసులు సిటీ అధ్యక్షులు సత్యం మరియు కార్య వర్గ సభ్యులు, తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రభావతమ్మ, సిటీ అధ్యక్షురాలు లక్ష్మీదేవమ్మ ఇతర జిల్లా కార్య వర్గ సభ్యులు, సిటి కార్యవర్గ సభ్యులు, మహిళా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కరాటే విజేతలకు బహుమతుల పంపిణీ

## కరాటే ఆత్మ స్థైర్యం పెంచుతుంది. -మాజీ వైస్ చాన్సలర్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 4:

నంద్యాల జిల్లా జీత్ కునే డో కరాటే సంఘం ఆధ్వర్యంలో,జిల్లా సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన జిల్లాస్థాయి కరాటే పోటీల ముగింపు ఉత్సవం లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్, మాజీ వైస్ చాన్సలర్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి,రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, నంద్యాల ఐ ఎం ఎ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు,క్రీడా భారతి నంద్యాల జిల్లా అధ్యక్షులు, శాంతినికేతన్ విద్యా సంస్థల అధినేత సుధాకర్ అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా కరాటే సంఘం కార్యదర్శి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు.

కటాస్, కుమితే విభాగాలలో వివిధ వయస్సు కేటగిరీలలో పోటీలు నిర్వహించి విజేతలకు పతకాలు, ట్రోఫీలు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కరాటే క్రీడ వలన బాలలలో శారీరక దారుఢ్యం, ఆత్మస్థైర్యం ఇనుమడిస్తాయని ఆత్మవిశ్వాసం మెరుగవుతుందని, క్రమశిక్షణ, ఏకాగ్రత పెరుగుతాయని తద్వారా వారు చదువులో కూడా రాణించడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను చదువుతోపాటు క్రీడలలో కూడా ప్రోత్సాహం అందించాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, క్రీడా భారతి నంద్యాల జిల్లా కార్యదర్శి నిమ్మకాయల సుధాకర్, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు ఎ. పి. రెడ్డి,కరాటే మాస్టర్లు బాలకృష్ణ, నూర్ భాషా, రామకృష్ణ, జోత్స్న,నాగేంద్ర, సుబ్బు, నవీన్, భరత్, జయచంద్ర, మనిషా రెడ్డి, రమణ, జాషువా, అఫ్జల్,ఉదయ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డిసెంబరు చివరినాటికి అమరావతి పనులకు టెండర్లు

**(మొదటి పేజీ తరువాయి)**

కాగా, రాజధాని నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు రూ.15 వేల కోట్ల రుణం ఇస్తుందని అన్నారు. నీరుకొండ, శాఖమూరు, కృష్ణాయపాలెం వద్ద రిజర్వాయర్ల నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. ఉండవల్లి వద్ద 7,350 క్యూసెక్కుల సామర్థ్యంతో కూడిన వాటర్ పంపింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. గత వైసీపీ సర్కారు రాజధాని పేరిట మూడు ముక్కలాట ఆడిందని నారాయణ విమర్శించారు. కానీ, కూటమి ప్రభుత్వం అమరావతిని ప్రపంచంలోని ఐదు అత్యుత్తమ నగరాల్లో ఒకటిగా నిలిపేందుకు చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

# ఏపీ టెట్ ఫలితాల విడుదల..

అమరావతి ఆంధ్ర ప్రగతి నవంబర్ 03:ఏపీలో ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఏపీ టెట్ 2024) ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. అక్టోబర్ 3 నుంచి 21 వరకు టెట్ నిర్వహించారు. తాజాగా ఈ ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. నిజానికి ఈ నెల 2నే ఫలితాలు విడుదల కావాల్సి ఉండగా తుది కీ వెల్లడిలో ఆలస్యం కారణంగా నేడు విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ఎక్స్ ద్వారా స్పందించారు. రాష్ట్రంలోని యువత, నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా అక్టోబర్‌లో నిర్వహించిన టెట్ -2024 ఫలితాలను ఈరోజు విడుదల చేసినట్టు పేర్కొన్నారు. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 3,68,661 మంది హాజరుకాగా, అందులో 1,87,256 ( 50.79 శాతం) మంది అర్హత సాధించినట్టు తెలిపారు. ఫలితాలను (https://cse.ap.gov.in) ద్వారా తెలుసుకోవచ్చన్నారు. నిరుద్యోగ టీచర్లకు ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పారు. టెట్ లో అర్హత సాధించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# కార్తీక మాసంలో కొత్తూరు సుబ్బరాయుని ఆలయంలో ప్రత్యేక పూజలు..!



ఆంధ్ర ప్రగతి పాణ్యం నవంబర్ 03:

నంద్యాల జిల్లా పాణ్యం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ, కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజలు, గంధం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. కార్తీక మాసం పురస్కరించుకొని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్న సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో పంచామృత అభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి అందించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేధిక" కార్యక్రమానికి 84 ఫిర్యాదులు.!

**-నిర్ణీత గడువులోపల చట్ట పరిదిలో పరిస్కరించాలని ఆదేశాలు.**

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 04:

నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన"ప్రజా సమస్యల పరిష్కార వేధిక" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా జిల్లా ప్రజల సమస్యలను స్పష్టంగా తెలుసుకొని వాటిని చట్టపరిధిలో విచారించి న్యాయం అందించడానికి నంద్యాల జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని తెలియజేశారు.సోమవారం నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన"ప్రజా సమస్యల పరిష్కార వేధిక" కార్యక్రమం 84 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడి చట్ట పరిదిలో పరిస్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.అంతేకాక సబ్ డివిజన్ పరిధిలో సర్కిల్ పరిధిలో మరియు పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా "ప్రజా సమస్యల పరిష్కార వేధిక" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ,అక్కడికి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను పూర్తిగా విని చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించాలని, సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయాలని, జిల్లా ఎస్పీఅధిరాజ్ సింగ్ రాణా పోలీసు అధికారులను ఆదేశించారు.వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని సమస్య తీవ్రత ఎలా ఉన్నా చట్ట పరిధిలో పూర్తిస్థాయి విచారణ జరిపి నిర్ణీత గడువు లోపల పరిష్కారం అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని ఎస్పీ గారు ఫిర్యాదుదారులకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పి అడ్మిన్ ఏన్ . యుగంధర్ బాబు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 3 నవంబర్ 2024

# సీసీ రోడ్ల నిర్మాణాలకు ఇసుక కొరత రానీయకండి.!

**-సచివాలయ సిబ్బంది నిబంధనలకు లోబడి పనిచేసేలా చర్యలు తీసుకోండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబరు 04: జిల్లాలో శంకుస్థాపన చేసిన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు ఇసుక కొరత రానివ్వకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి గనుల శాఖ, పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలలో శంకుస్థాపన చేసిన సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మొత్తాలను శత శాతం పూర్తి చేశారని కలెక్టర్ సంబంధిత అధికారులను అభినందిస్తూ పెండింగులో వున్న పెన్షన్ మొత్తాలను తిరిగి జమ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెన్షన్ మొత్తాన్ని తిరిగి చెల్లించని నెరవాడ సచివాలయంలోని వెల్ఫేర్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేశామన్నారు. అతనిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయాలని సంక్షేమ శాఖ డిడిని కలెక్టర్ ఆదేశించారు. సచివాలయ సిబ్బంది సిసిఏ రూల్స్ కు లోబడి పని చేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలను ఆదేశించారు. వారంలో రెండు పర్యాయాలు సచివాలయాలను పర్యవేక్షించి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేయాలన్నారు. పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులు మరణించి ఉంటే సంబంధిత వివరాలను నివేదికల్లో పొందుపరచాలన్నారు. వలసలు వెళ్లి లేదా అందుబాటులో లేక రెండు నెలల పెన్షన్ తీసుకోకపోయినా మూడో నెల మొత్తం పెన్షన్ పొందేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. అటవీ ప్రాంత పరిధిలోని 48 చెంచు గూడెంలలో 14 మండలాల సచివాలయ సిబ్బంది బృందాలను పైలెట్ సర్వే నిమిత్తం పంపామని సంబంధిత సిబ్బందికి స్థానికంగా సహకరించాలని కలెక్టర్ ఆదేశించారు. సచివాలయ సిబ్బందికి పెండింగ్ లో ఉన్న ఇంక్రిమెంట్లు మంజూరు చేయడంతో పాటు అర్జిత సెలవులను సర్వీస్ రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. అలాగే పనిచేయని ఫింగర్ ప్రింట్ డివైజ్ లను మరమ్మత్తులు చేసి వినియోగం లోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ముసాయిదా ఓటర్ల జాబితాని సిద్ధం చేశామని ఈనెల 9, 10 మరియు 23, 24 తేదీలలో ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం ద్వారా దరఖాస్తులు స్వీకరించి జాబితాలో చేర్పులు మార్పులు చేయాలన్నారు. నంద్యాల, డోన్ డివిజన్లలో రైల్వే శాఖకు సంబంధించి పెండింగ్ లో ఉన్న రోడ్డు ఓవర్ బ్రిడ్జ్, రోడ్డు అండర్ బ్రిడ్జ్ పనులకు సంబంధించిన నివేదికలను పంపాలన్నారు. ఈనెల 9వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీశైలం పర్యటనకు వచ్చే అవకాశం ఉన్నందున సంబంధిత ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. విజయవాడ – శ్రీశైలం మధ్య సీ ప్లేన్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చే అవకాశం వుందని ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా పర్యాటక, రెవెన్యూ, పంచాయతీరాజ్, దేవాదాయ, జలవనరులు, మత్స్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ కింద గోకులం షెడ్ల నిర్మాణాలకు సంబంధించిన ప్రతిపాదనలు మంగళవారం సాయంత్రంలోగా పంపాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పల్లె వనాలు, పశుగ్రాసం, సోక్ పిట్ల నిర్మాణాలకు కూడా ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు.




# సీఎంఓ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించండి..!

**-పెండింగ్ లో ఉన్న పిజిఆర్ఎస్ ఫిర్యాదులను క్లియర్ చేయండి.**

**-పిజిఆర్ఎస్ కు 178 విజ్ఞప్తులు.**

**-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబరు 04: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించి పెండింగ్లో ఉన్న 1020 దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం – (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వెంటనే పరిష్కారం చూపాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన వినతులను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని పదేపదే చెబుతున్నా ఎందుకు శ్రద్ధ తీసుకోవడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. 24 గంటలు, 48 గంటలు, 72 గంటల లోపల పరిష్కరించే సమస్యలను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారని కలెక్టర్ ప్రశ్నించారు. పెండింగ్ లో ఉన్న 1020 ఫిర్యాదులలో 759 ఫిర్యాదులు రెవెన్యూ శాఖకు సంబంధించినవే ఉన్నాయని... ఆర్డీఓలు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వారంలో మూడు రోజులు జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి పిజిఆర్ఎస్ ఫిర్యాదులతోపాటు సంబంధిత శాఖల ప్రగతిపై పర్యవేక్షించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఫిర్యాదులను సరైన రీతిలో ఎండార్స్ ఇవ్వకపోవడం వల్లే రీఓపెన్ అవుతున్నాయని సమస్యలపై కనీస దృష్టి పెట్టడం లేదని కలెక్టర్ తెలిపారు. రీ ఓపెన్ అయ్యే ఫిర్యాదుల కంటే ముందే సంబంధిత అధికారులకు మెమో వెళ్లాలని కలెక్టర్ పిజిఆర్ఎస్ అధికారులను ఆదేశించారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు

1) నంద్యాల పట్టణంలోని జగజ్జనని నగర్ కు చెందిన ఉమాదేవి తాను కర్నూలు వెంచర్ సర్వే నంబర్ 1722 లో 2.50 సెంట్ల స్థలం వున్నదనీ స్థలం పక్కన దక్షిణం వైపు మరియు తూర్పు వైపు పంట కాలువ ప్రవహిస్తున్న నేపథ్యంలో పంట కాలువను ఆక్రమించుకున్న కొందరు నా స్థలాన్ని కూడా ఆక్రమించుకున్నారని...రీ – సర్వే జరిపించి తనకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

2) శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామ కాపురస్తుడు చిన్న కొండలు ఐటిఐ ఉత్తీర్ణతై సున్నిపెంట ఆర్డబ్ల్యుఎస్ లో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వర్తిస్తున్నానని ప్రస్తుతం విధుల నుండి తొలగించే అవకాశం వుందని ఉద్యోగం కొనసాగేలా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

3)బేతంచేర్ల మండలం సీతారామాపురం గ్రామ వాస్తవ్యుడు సురేంద్ర తన ఇంటికి ఎదురుగా సిమెంట్ ఫ్యాక్టరీ ఉన్నదనీ ఆ సిమెంట్ ఫ్యాక్టరీ ఉండడం వల్ల దుమ్ము, ధూళి వస్తుంది దాని వల్ల పిల్లలు,పెద్ద వాళ్ళ అనారోగ్యం తో బాధ పడుతున్నారని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 178 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# స్పందన అర్జీదారులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అన్నదానం



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 03: స్పందన అర్జీదారులకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సోమవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఓంకార క్షేత్రం కాశిరెడ్డి నాయన ఆశ్రమం సహకారంతో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు ఉస్మాన్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వచ్చే అర్జీదారులకు రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ జిల్లా అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల ఆధ్వర్యంలో భోజన సదుపాయం కల్పిస్తునామని, ఇందులో భాగంగా ప్రతి సోమవారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అలాగే రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఉస్మాన్ తెలిపారు.

# విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన వ్యక్తం చేసిన సిపిఐ న్యూడెమోక్రసీ నాయకులు.

**-సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 04:** రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం విద్యుత్ ట్రూ అఫ్ చార్జీల పేరుతో 6072 కోట్ల భారాన్ని ప్రజలపై దారుణమని ,తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న,పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు స్థానిక నంద్యాల పట్టణంలోని పద్మావతి ఆర్చ్ సర్కిల్ దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్యన్న,ఎస్.ఎండి రఫీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మోపిన ట్రూ ఆప్ చార్జీల భారాన్ని రద్దు చేస్తామని చెప్పి నేడు కూటమి ప్రభుత్వం మాట తప్పిందన్నారు.విద్యుత్ చార్జీల పేరుతో 6072 కోట్ల భారాన్ని ప్రజలపై మోపడం దారుణమన్నారు. అలాగే 2023- 2024 సంవత్సరం సంబంధించి మరో 11826 కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై వేయడానికి రంగం సిద్ధం చేస్తున్నదని తెలిపారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యవసర వస్తువులు ధరలు పెరగడంతో పాటు ఈ కరెంటు చార్జీల భారం సామాన్య ప్రజల జీవనాన్ని మరింత దుర్భరం చేస్తున్నదన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెంచిన 6072 కోట్ల కరెంటు చార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు,బాబు,పి.డి.ఎస్.యు నాయకులు షాహీద్,ఉపేంద్ర, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏ లపై నిబంధనలకు విరుద్ధంగా ఉన్న డ్యూటీలను నిలిపివేయాలి




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 04: వీఆర్ఏల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి,ఏసురత్నం, ఏ, నాగరాజు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిలు వి, బాల వెంకట్ శివరాం లు మాట్లాడుతూ

వీఆర్ఏల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ..

రాష్ట్రంలో గత మే నెలలో జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీఆర్ఎల సమస్యలు పరిష్కారం అవుతాయని, గత ఎనిమిది ఏళ్లుగా జీతాలు పెరగక అవస్థలు పడుతున్న వీఆర్ఎలకు నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న విధంగా పే స్కేల్ జీతాలు చెల్లిస్తారని, రాష్ట్రవ్యాపితంగా ఖాళీగా ఉన్న వీఆర్ఓ, అటెండర్, వాచ్మెన్ రికార్డసిస్టెంట్ తదితర ఖాళీ పోస్టులు భర్తీచేసి ఏళ్ల తరబడి ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న వీఆర్ఎలకు న్యాయం జరుగుతుందని, నామినీలను వీఆర్ఏలుగా గుర్తిస్తారని ఎన్నో ఆశలతో వీఆర్ఎలు ఎదురుచూస్తున్నారు.

గత వైయస్ఆర్ సిపి పాలనలో విఆర్ఎల జీతాలు పెంచకుండా నిర్లక్ష్యం చేసింది. ఆ సందర్భంగా విజయవాడలో ధర్నా చౌక్ లో వేలాది మంది వి.ఆర్. ఏలు జీతాలు పెంచాలని కోరుతూ ధర్నా నిర్వహించిన సందర్భంగా నాడు ప్రతిపక్ష నాయకునిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి గారు ఆ ధర్నాలో స్వయంగా పాల్గొని 'మన ప్రభుత్వం" వచ్చిన వెంటనే వి.ఆర్.ఏల జీతాన్ని రూ. 15,000/-లకు పెంచుతామని ప్రకటించారు. తెలంగాణా రాష్ట్రంలో ప్రభుత్వం ప్రస్తుతం అక్కడి వి.ఆర్.ఏలకు పే స్కేల్ జీతాలు చెల్లిస్తున్నది. ఆ విధంగా మన రాష్ట్రంలో కూడా పే స్కేల్ జీతాలు చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నాము అన్నారు.నిబంధనలకు విరుద్ధంగా వీఆర్ఏ ల పై అదనపు పనిభారం రోజురోజుకు మోపుతూ వీఆర్ఎలు మానసింగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఏ విధమైన భద్రత, రక్షణ సౌకర్యాలు కల్పించకుండా బలవంతంగా నైట్ డ్యూటీలు చేయిస్తున్నారు. పైగా అక్రమ ఇసుకను అడ్డుకునేందుకు, మరియు రైస్ మిల్లుల వద్ద అదనపు డ్యూటీలు వేస్తున్నారు. బలవంతంగా డ్యూటీలు చేయిస్తున్నారు కానీ భద్రత గురించి పట్టించుకోవడం లేదు. టిఏలు డిఏలు కూడా చెల్లించడంలేదు. వీఆర్ఎల విధివిధానాలకు తిలోదకాలిచ్చి ఈ రకంగా అదనపు పని భారం మోపటం చట్ట విరుద్ధం. కనుక వెంటనే ఇటువంటి అదనపు పని భారం నుండి వీఆర్ఎలను మినహాయించాలని కోరుతున్నాము.వీఆర్వో ప్రమోషన్లు అమలు కోసం రాష్ట్రప్రభుత్వం ది. 15/9/2024వ తేదీ %MEMO.NO.rev 01-LANAOCCLE/72/2023-SER%.111 .అందులో విద్యార్హతలకు సంబంధించినటువంటిది స్పష్టత లేదు. వీఆర్ఏలు ఎదుర్కొంటున్న ఈ క్రింది పేర్కొనిన న్యాయమైన సమస్యలను తమరు వెంటనే జోక్యం చేసుకొని త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు ఈ ధర్నా కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం జిల్లా నాయకులు రవికుమార్ మహేశ్వర నాయుడు రామచంద్రుడు హరికృష్ణ శివ రామకృష్ణ మధు శ్రీనివాసం తో పాటు జిల్లా వ్యాప్తంగా వీఆర్ఏలు పాల్గొన్నారు.

1. వీఆర్ఎలపై నిబంధనలకు విరుద్ధంగా మోపిన నైట్ డ్యూటీలు, ఇసుక, రైస్ మిల్స్ వద్ద డ్యూటీలు వెంటనే నిలిపివేయాలి.
2. 2 2 55 2. 15-09-20245 3 5 %MEMO.NO.rev 01-LANAOC-CLE/72/ 2023-SER%. 111ను ఇంటర్మీడియట్ విద్యార్హతలు ఆధారంగా ప్రమోషన్లు అమలు చేయాలి.
3. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నామినీలతో సహా వీఆర్వ్ఏలు అందరికీ పే స్కేల్ జీతాలు చెల్లించాలి.
4. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న అటెండర్, వాచ్మెన్, రికార్డ్సిస్టెంట్ ఖాళీపోస్టులను అర్హులైన వీఆర్ఎలతో భర్తీచేయాలి.
5. నామినీ వీఆర్ఎలను వీఆర్వ్ఏలుగా గుర్తించాలి.

# గిరిజన మహిళ భూమికి పట్టా మంజూరు చేయాలి.

**-ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 04: 35 ఏళ్లుగా పూర్వం నుండి సాగు చేస్తున్న గిరిజన రైతు బి వీరమ్మ భాయి భూమిపై సర్వ హక్కులు కల్పించి పట్టా మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ కలెక్టర్ ను కోరారు.ఈ మేరకు సోమవారం నంద్యాల జిల్లా శాంటినరీ హాల్లో ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో గిరిజన రైతు లక్ష్మా నాయక్ తో పాటు రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్ లు కలెక్టర్ శ్రీ రాజకుమారిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ చాగలమర్రి మండలం ముత్యాలపాడు తండా గ్రామానికి చెందిన బి వీరమ్మ బాయ్ కి 959 సర్వే నంబర్లో 5 ఎకరాల భూమి కలదు 35 ఏళ్లుగా పూర్వం నుండి ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. అయితే అధికారికంగా ఆన్లైన్లో గాని పట్టా ధ్రువపత్రం గాని ఇంతవరకు ఇవ్వడం లేదు. రెవెన్యూ రికార్డు పత్రంలో వీరమ్మ బాయ్ పేరే ఉందని కలెక్టర్కు రికార్డు పత్రాన్ని చూపించారు. కొన్ని సంవత్సరాలుగా తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఏమాత్రం పట్టించుకోవడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గిరిజన రైతుకి ప్రభుత్వం ఆదుకొని ఆ భూమిపై సర్వహక్కులు కల్పించి పట్టా మంజూరు చేయాలని కోరారు.

# భగవద్గీత.. ప్రజల జీవనగీత

## -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.




ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు నవంబర్ 04:
భగవద్గీత మానవుడు ఎలా శ్రేష్ట మానవుడుగా పరిణతి చెందవలెనో, జీవితాన్ని ఎలా తీర్చిదిద్దుకోవలెనో తెలుపుతుందని, భగవద్గీత జీవనగీత అని, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. నందికొట్కూరు పట్టణంలోని నవనంది విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన మానవులందరికీ భగవద్గీత పుస్తక ప్రసాదం విద్యార్థులకు ఉచితంగా అందించే కార్యక్రమంలో వారు విద్యార్థులను ఉద్దేసించి భగవద్గీతపై ప్రవచించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి కర్నూలు జిల్లా విశ్రాంత వైద్య అధికారి డాక్టర్ పూజారి మోక్షేశ్వరుడు మాట్లాడుతూ విద్యార్థులకు భగవద్గీత పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని, అప్పుడే సమాజంలో దుష్పరిణామాలు దూరమవుతాయన్నారు. నవనంది విద్యాసంస్థల అధినేత శ్రీధర్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానములు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు శివశంకర రెడ్డి, పాఠశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులందరికీ మానవులందరికీ భగవద్గీత ఉచిత పుస్తక ప్రసాదం అందించారు.

# మహానంది క్షేత్రంలో నందికి వందనం పూజా కార్యక్రమం



ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 4:
మహానంది క్షేత్రంలో నందికి వందనం అనే పూజా కార్యక్రమాన్ని ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మహానంది క్షేత్ర సన్నిధిలో నందీశ్వరుడు ఉద్భవించడం వల్ల మహానంది క్షేత్రంగా విరాజిల్లుతుందని నంద్యాలకు కూడా నంది పేరు సార్ధకం అయ్యే విధంగా నంద్యాల గా నామకరణం చేయబడిందని అందువల్లనే జిల్లా ,రాష్ట్ర ,దేశ, ప్రపంచవ్యాప్తంగా నందీశ్వరుని యొక్క విశిష్టత వైభవాన్ని తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని కార్తీక సోమవారం రోజు ప్రారంభించామన్నారు. ప్రతి ఏడాది ప్రసిద్ధ ఆలయాలతో పాటు అన్ని ఆలయాల్లో రాష్ట్రవ్యాప్తంగా నందికి వందనం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ప్రచారకర్త శివశంకర్ రెడ్డి వేద పండితులు రవిశంకర్ అవధాని, ఆలయ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, శరభయ్య తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ జాయింట్ సెక్రెటరీగా రమేష్ బాబు ఏకగ్రీవ ఎన్నిక



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 4:
కడప డివిజన్ ఎల్ఐసి ఎస్సి అండ్ ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ మూడో తేదీ ఆదివారం నాడు డివిజన్ ఆఫీస్ ఆ వరణమునందు అధ్యక్షుడు టి ఆనందరావు అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశము నందు నూతన ఆఫీసు బేరర్స్ ను ఎన్నుకోవడం జరిగింది. నంద్యాల ఎల్ఐసి ఆఫీసు నుండి ఏ రమేష్ బాబును డివిజన్ జాయింట్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది. ఈ సమావేశమునకు ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ చిదంబరం సిద్దార్థ. మరియు జోనల్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు ఆల్ డివిజన్ ఎస్సీ ఎస్టీ ఎల్ఐసి ఉద్యోగులందరూ పాల్గొనడం జరిగినది.

# నా కళాశాల రికార్డులు ఇప్పించండి

## -జిల్లా కలెక్టర్, ఎస్పీని కోరిన పిఎంఆర్ కళాశాల అధినేత పబ్బు బాలచంద్రుడు



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 03:
నంద్యాల పట్టణంలోని ఎస్బిఐ కాలనీ లో ఉన్న పిఎంఆర్ కళాశాల కళాశాల అధినేత పబ్బు బాలచంద్రుడు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీని కలిసి తనకు ఒక వ్యక్తి నుండి తన కళాశాల సాధన డిగ్రీ కాలేజ్ కి సంబందించిన కళాశాల రికార్డులు ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్ఎఆర్ఎస్ ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ.. తాను స్టేట్ బ్యాంకు కాలనీలో గత 40 సంవత్సరాల నుండి నేను శ్రీ సాధన డిగ్రీ కాలేజ్ ని నడుపుకొంటు ఎంతో మంది విద్యార్థులకు విద్యను అందిస్తున్నానని, నాకు ఆరోగ్యము బాగాలేక పోవడంతో ఒక వ్యక్తి నా ఆఫీసుకు సంబంధించిన పూర్తి భాద్యతగలు అప్పగించి కాలేజీని చూసుకోమని చెప్పాను, తరువాత అతనిని రాయలసీమ యూనివర్సిటీ వారు అతనికి ప్రిన్సిపల్ గా ఉండే విద్యార్హత లేనందున కాలేజీ నుండి తీసి వేయడం జరిగిందని వివరించారు. నా ఆస్తి మీద కన్ను పడి, ఆస్తిని కాజేయాలని దురుద్దేశ్యంతో నన్ను బెదిరించడం మొదలు పెట్టాడని, నాకు అనుమానం వచ్చి నిన్ను యూనివర్సిటీ వారు తీసి వేశారు కదా నువ్వు కాలేజీకి రావద్దని చెప్పడంతో నా మీద కక్షతో కాలేజీ ఆఫీసులో విద్యార్థులకు సంభందించిన అప్లికేషన్లు, అన్నీ ఒరిజినల్ సర్టిఫికేట్లు, రిజిస్టర్లు 2021 నుండి 2024 వరకు సంభందించిన మొత్తం పేపర్లు నాకు తెలియకుండా తెసుకెళ్ళాడన్నారు. కావున దయవుంచి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ వారి ఒరిజినల్ సర్టిఫికేట్ లు, రిజిస్టర్లు కాలుస్తానని బెదిరించి, నన్ను నానా మాటలతో తిట్టి, ఇబ్బందులకు గురి చేస్తున్న ఆ వ్యక్తి దగ్గర ఉన్న సర్టిఫికేట్లను, రిజిస్టర్లను ఇప్పించి విద్యార్థుల భవిష్యత్తుకు, విద్యకు ఆటంకం కలగకుండా చూసి అతని దగ్గరున్న ఒరిజినల్ సర్టిఫికేట్లను, రిజిస్టర్ లను ఇప్పించి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పబ్బు బాల చంద్రుడు జిల్లా ఎస్పీ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చి వేడుకున్నారు.

# మహానంది దేవస్థానంలో భక్తుల దగ్గర నిలువ దోపిడీ.?


## -ఆలయ అధికారుల పర్యవేక్షణ శూన్యం. -ఒక్క టెంకాయ కొడితే 100 రూపాయలు ఇవ్వాల్సిందే.!



**ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 03:**
కార్తీక మాసం ప్రారంభం అవడంతో మొదటి సోమవారమైనందున మహానంది దేవస్థానానికి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఇదే ఆసరాగా తీసుకొని భక్తుల దగ్గర నుండి నిలువ దోపిడి చేస్తున్నారు. నేడు స్థానికులైన కొందరు కార్తీక మాసం మొదటి సోమవారం అవడంతో దర్శనార్థమై టెంకాయ తీసుకొని లోపలికి వెళ్లిన అనంతరం, శివాలయం పక్కనే ఉన్న టెంకాయల టెండర్ల దారులు, టెంకాయ కొట్టి ఇచ్చిన అనంతరం దక్షిణ అడిగారు అయితే భక్తులు తమ వంతుగా ఏమీ ఆలోచించకుండా 100 రూపాయలు ఇచ్చి, 10 రూపాయలు తీసుకొని చిల్లర ఇవ్వమని అడగ్గా, వారు ఏమీ పట్టించుకోకుండా తమ పని తాము చేసుకుంటూ ముందుకు వెళ్ళసాగారు, అయితే వంద రూపాయలు ఇచ్చినటువంటి భక్తులు ఇదేమి పరిస్థితి ఒక్క టెంకాయ కొడితే 100 రూపాయలు? అది కూడా స్థానికులం మీరుఅడిగినట్టుగానే మేము దక్షిణ అయితే ఇచ్చాం, కానీ మా దగ్గరే ఇంత నిలువు దోపిడీ చేస్తున్నారంటే అధిక సంఖ్యలో కొత్త వాళ్లు ఎంతోమంది వస్తుంటారు. ఇలా ఎంత నిలువు దోపిడీ చేస్తున్నారో అని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆలయ ఏఈఓ మధుకు ఫిర్యాదు చేయడంతో అక్కడ టెంకాయలు కొట్టే వారిని బయటికి పంపించినట్లు తెలుస్తుంది.

# శిల్పా కుటుంబం నిరంతరాయంగా ప్రజా సేవలను అందిస్తోంది.

## -మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.







ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 04:
శిల్పా కుటుంబం గత రెండు దశాబ్దాలకు పైగా శిల్పా సేవా సమితి కార్యక్రమాలను నిరంతరాయంగా కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా సేవలను అందిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పేర్కొన్నారు. సోమవారము శిల్పా సేవా సమితి కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సహకార యూనిట్ లిమిటెడ్ అనంతపురం వారి ఆధ్వర్యంలో స్వయం సహాయ సంఘాల పాలక వర్గ సభ్యులకు మరియు సభ్యులకు సహకార సంఘం నిర్వహణ, విధులు, భాధ్యతలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి హాజరై అర్హులైన 189 మంది మహిళలకు 30లక్షల 20వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. అనంతరం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో రాయల సీమ సహకార శిక్షణా కేంద్రం కో ఆపరేటివ్ విద్యా కమిషనర్ నరసింహా రెడ్డి, రిసోర్స్ పర్సన్ భాస్కర్ రెడ్డి స్వయం సహాయ క మహిళలకు శిక్షణ అందించారు.మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ... గత రెండు దశాబ్దాలకు పైగా నంద్యాలలో శిల్పా సేవా సమితి అధ్వర్యంలో నిరంతరంగా పలు సేవా కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు. పేదింటి మహిళల ఆర్థిక స్వావలంబన శిల్పా మహిళా సాహకార్ బ్యాంక్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు. ఈ విధంగా అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని, ఐతే తాము చేస్తున్న సేవా కార్యక్రమాలు సవ్యంగా కొనసాగకుండా కొందరు అడ్డుకొనే ప్రయత్నాలు చేయడం సరికాదని హితవు పలికారు. ప్రజలకు అందించే సేవా కార్యక్రమాలు చేయడంలో తమతో పోటీ పడాలే తప్ప అనవసర విమర్శలు తగవన్నారు. ఈ కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, సేవాసమితి మేనేజర్ లక్ష్మీ నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి 8వ త్రోబాల్ టోర్నమెంట్ లో డబుల్ క్రోన్ సాధించిన గురురాజా పాఠశాల క్రీడాకారులు.!

## -100కి పైగా పాల్గొన్న జట్లలో ప్రథమ స్థానంలో శ్రీ గురురాజా క్రీడాకారులు.









ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 4:
నంద్యాల పట్టణంలోని శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెమోరియల్ త్రో బాల్ టోర్నమెంట్ పోటీల్లో శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల క్రీడాకారులు డబల్ క్రోన్ సాధించారు. పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన 8వ జిల్లా స్థాయి టోర్నమెంట్ లో ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయిలో 100కు పైగా జట్లు పాల్గొన్నాయి. టోర్నమెంట్ ముగింపు వేడుకలకు శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి, శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలల అధినేత డాక్టర్ జి రామకృష్ణారెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ జి రవికృష్ణ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసం, క్రీడలపై పూర్తి నింపేలా ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయిలో త్రోబాల్ పోటీలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లాస్థాయి టోర్నమెంట్లు నిర్వహిస్తూ క్రీడలను ప్రోత్సహిస్తున్న శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థలు, శ్రీ గురు రాజా పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. పాఠశాలల్లో విద్యకే ప్రాధాన్యత ఇవ్వకుండా విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొనేలా చూడాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని గుర్తు చేశారు. క్రీడలు ఆడడంవల్ల విద్యార్థులకు మేధా సంపత్తి పెరుగుతుందని, అందువల్ల క్రీడలో ఆడేలా చూడాలని అన్నారు. శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి స్మారకార్థం ప్రతి ఏడాది ఆయన పేరు మీద జిల్లా స్థాయిలో త్రోబాల్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే తాము పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఎనిమిదవ జిల్లా స్థాయి టోర్నమెంట్ లో 100కు పైగా జట్లు పాల్గొనగా అన్ని రకాల వసతులు కల్పించామని తెలిపారు. త్రో బాల్ టోర్నమెంట్లో పథకాలు సాధించిన క్రీడాకారులను శ్రీ రామకృష్ణ కళాశాలల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా చూసుకోవాలని తెలిపారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో త్రోబాల్ పోటీలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, ఎనిమిదవ జిల్లా స్థాయి టోర్నమెంట్ విజయవంతమైందని తెలిపారు.

పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెమోరియల్ త్రోబాల్ టోర్నమెంట్లో విజేతలు

బాలుర విభాగంలో ప్రథమ స్థానం శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల (నంద్యాల), ద్వితీయ స్థానం విజ్ఞాన పీఠం (కర్నూలు), తృతీయ స్థానం కేశవ రెడ్డి పాఠశాల (పాణ్యం), నాల్గవ స్థానంలో జడ్పీ హెచ్ఎస్ భాగ్యనగరం (దొర్నిపాడు) నిలువగా బాలికల విభాగంలో ప్రథమ స్థానం శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల ద్వితీయ స్థానం గుడ్ షెప్పరెడ్ (నంద్యాల), తృతీయ స్థానం జడ్పీ హెచ్ ఎస్ కరిమద్దెల, నాల్గవ స్థానంలో విజ్ఞాన పీఠం (కర్నూలు)లో నిలిచాయి.